క్లుప్తంగా

మంత్రి పొంగులేటి ఆత్మీయ పలకరింపు..

నేలకొండపల్లి: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మరికొంత మంది నాయకులకు బుధవారం ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఉత్సాహంతో కొత్త నిర్ణయాలతో కలకలం ఉండాలని చెప్పడంతో వారి ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి.

గోశాలలకు పశుగ్రాసం వితరణ

ఖమ్మంఅర్బన్: నగరంలోని టేకులపల్లి శ్రీవేంకటేశ్వర గోశాల, గొల్లగూడెంలోని గోశాలలకు యాదవ సంఘం నాయకుడు, టేకులపల్లికి చెందిన చిలకల వెంకటనారాయణ (శివ) రూ.10 వేల విలువైన పశుగ్రాసాన్ని బుధవారం వితరణ చేశారు. మూగజీవాల ఆకలి తీర్చాలనే ఈ వితరణ చేసినట్లు వెంకటనారాయణ తెలిపారు.

మంత్రి సీతక్కను కలిసిన నాయకులు


మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఆరెం రవి

కామేపల్లి: తెలంగాణ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు ఆరెం రవి బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం చిత్రపటంతో నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ఖమ్మం సహకారనగర్: సమగ్ర శిక్షా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీఎం ఫ్లెక్సీని ఏర్పాటు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు.

4న ఉచిత వైద్య శిబిరం

ఖమ్మంమయూరిసెంటర్: ఈ నెల 4న నగరంలోని మంచికంటి హాల్‌లో బీవీకే, సీపీఎం టూటౌన్ కమిటీ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వై.విక్రమ్, వై.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ నెల మాదిరిగానే బీపీ, షుగర్ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి రూ.100లకే మందులు అందిస్తున్నామన్నారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు జరిగే ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పుష్ప 2
వినోద	ముఫాసా
సాయిరాం	విడుదల 2
ఆదిత్య	పుష్ప 2
శ్రీనివాస	మాక్స్, బచ్చలమల్లి
సినీగెలాక్సీ	యూఐ

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	3
వంకాయ	28		20
బెండకాయ	34	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	54	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	48	తోటకూర	3
దొండ	54		20
పొట్లకాయ	50	గోంగూర	4
చిక్కుడు	48		20
గోరుచిక్కుడు	38	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	34		40
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	48		25
క్యాప్సికం	68	-ఖమ్మం వ్యవసాయం	

స్వా'గత' సంబరాలు

ఎక్కడ చూసినా న్యూ ఇయర్ సంబరాలే.. చిన్నా, పెద్ద తేడా లేకుండా కొంగొత్త ఆశలు, ఆశయాలతో బుధవారం పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి.. నూతన సంవత్సరాన్ని ఘనంగా స్వాగతించారు. కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచుకొని కేరింతలు కొడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు ఇళ్ల వాకిళ్లలో ముగ్గులు వేసి ఆకర్షణీయంగా రంగులు దిద్దారు. భక్తులు ఈ ఏడాది చల్లగ చూడాలని ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. భక్తుల రాకతో ఆలయాలు, చర్చిల్లో రద్దీ నెలకొంది.

– సాక్షి నెట్‌వర్క్


శ్రీలక్ష్మీ నర్సింహస్వామి గుట్టపై దర్శించుకుంటున్న భక్తులు


కమాన్‌బజార్ ఆలయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు


స్వామివారి దర్శనం కోసం బారులుదీరిన భక్తులు


కామేపల్లి: కొత్తలింగాలలో..


కూసుమంచి: నర్సింహులగూడెంలో..


రఘునాథపాలెం: కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యాన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


ఖమ్మంగాంధీచౌక్: శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో క్యూలైన్‌లో భక్తులు


ఖమ్మంరూరల్: పాటివారిగూడెం చర్చిలో కేక్ కట్ చేస్తున్న ఫాదర్


తిరుమలాయపాలెం చర్చిలో..


ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు


నేలకొండపల్లి: బైరవునిపల్లిలో కేక్ కట్ చేస్తున్న వ్యవసాయ కూలీలు


ఖమ్మం సహకారనగర్: టీజేఎఫ్ ఆధ్వర్యాన ప్రెస్‌క్లబ్‌లో వేడుకలు..

మంత్రి తుమ్మలను కలిసిన మేయర్ దంపతులు


మేయర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంట్రాక్టర్ల అసోసియేషన్ బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మేయర్ పునుకొల్లు నీరజ, రాంబ్రహ్మం దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీపీ సునీల్ దత్‌ను మేయర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈనేపథ్యాన మేయర్ నీరజను మున్సిపల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యాన కాంట్రాక్టర్లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి వెంకటేశ్వర్లు, పాలకుర్తి కృష్ణ, శ్రీహరిరాజు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


కృష్ణయ్యకు చెక్కు అందిస్తున్న బండి రమేష్

ఖమ్మంరూరల్: మండలంలోని కామంచికల్‌లో నువ్వుల కృష్ణయ్య ఇటీవల కాలి ఆపరేషన్ నిమిత్తం ఎంఎల్‌సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోటాలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.82వేలు చెక్కును సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ బాధితుడికి బుధవారం పంపిణీ చేశారు. అదే విధంగా వి.చిరంజీవికి రూ.22వేలు, ఎం.వెంకటేశ్వర్లుకు రూ.18వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఎంఎల్‌సీ కోటాలో పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్‌లో నిధులు ఇప్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రతాప్‌నేని వెంకటేశ్వర్లు, ఎస్‌కె.బషీర్, నవీన్‌రెడ్డి, ఎ.వీరయ్య, వి.సుధీర్, చెరుకుకూరి రామకృష్ణ, ఎ.రామాంజనేయ, జె.లక్ష్మి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

'శ్రీరక్ష'లో తలసేమియా విభాగం ప్రారంభం


ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైద్యులు

ఖమ్మంవైద్యవిభాగం: నగరంలోని శ్రీరక్ష ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన తలసేమియా విభాగాన్ని ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్, ఐఎంఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ ద్వారా తలసేమియా రోగులకు ఉచిత సేవలు అందించనున్నామని, అడ్వాన్స్‌డ్ కేర్‌తో చికిత్స ఇవ్వబడుతుందని ఆస్పత్రి మేనేజ్‌మెంట్ డైరెక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల వైద్య నిపుణులు కూరపాటి ప్రదీప్, డాక్టర్లు అర్పిత, తేజ్‌కుమార్, మాసన, సతీష్ షేక్ ఏడుకొండలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే పాలకవర్గ లక్ష్యం


సొసైటీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్

నేలకొండపల్లి: రైతుల సంక్షేమమే సొసైటీ పాలకవర్గం లక్ష్యమని రాజేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తన్నీరు కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని రాజేశ్వరపురం పీఏసీఎస్ ఆధ్వర్యాన రూ.24 లక్షలతో నూతనంగా నిర్మించిన స్టోరేజ్ కం కార్యాలయం భవనాన్ని బుధవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల, పాలకవర్గ సౌలభ్యం కోసం ఈ భవనాన్ని నిర్మించామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ బి.వీరబాబు, సొసైటీ వైస్ చైర్మన్ అడపాల రవీంద్రబాబు, డైరెక్టర్స్ పి.శ్రీనివాస్, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, దండా శుభాషిణి, నరేష్, వీరభద్రం, రంగా, బి.నాగేశ్వరరావు, చలవాది యల్లమ్మ, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బచ్చోడులో వారాంతపు సంత ప్రారంభం


సంతను ప్రారంభిస్తున్న న్యాయవాది

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు గ్రామంలో ప్రతీ బుధవారం నిర్వహించే వారాంతపు సంతను గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది రామసహాయం అరవిందరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు గ్రామాలకు సెంటర్‌గా ఉండే బచ్చోడు సంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు కూరగాయలు, ఇతర నిత్యావసర సరుకులు తీసుకొచ్చి విక్రయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పల్లె మల్లయ్య, వేములపల్లి మల్లికార్జున్, అంగిరేకుల నరసయ్య, తిమ్మిడి హనుమంతరావు, ఆమంచి దయాకర్, జక్కుల యాదగిరి, తాటికొండ అనంతచారి, దారమల్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

పూలే జయంతిని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: వీరనారిమణులు ఆశయ సాధన సమితి ఆధ్వర్యాన ఈనెల 3న నిర్వహించే సావిత్రిబాయి పూలే జయంతిని జయప్రదం చేయాలని ఆ సంఘ అధ్యక్షురాలు ఉపేంద్రబాయి కోరారు. బుధవారం బీకేబజార్ కిమ్స్ ఆస్పత్రి సమీపంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉదయం 10:30 గంటలకు సంఘ కార్యాలయంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్ షేక్ నజీమా, ఉపాధ్యక్షురాలు భూక్యా జ్యోతి, విజయ, ప్రధాన కార్యదర్శి ఎం.కల్పన, కార్యదర్శి కె.చందు, సహాయ కార్యదర్శి త్రివేణి, అధికార ప్రతినిధి జానీ, మీడియా ఇన్‌చార్జ్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడిని ఆదుకోవాలి


బాధితుడితో మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ముస్తఫానగర్‌లో అగ్నిప్రమాదం ఫలితంగా రూ.కోటిన్నర విలువైన సామగ్రి, ఫర్నిచర్ నష్టపోయిన టెంట్‌హౌస్ నిర్వాహకుడు జువాజీ శ్రీనివాసరావును ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాలిపోయిన టెంట్‌హౌస్‌ను సీపీఎం బృందం పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. టెంట్‌హౌస్‌లోని పెద్ద కూలర్లు, ఫ్యాన్‌లు, కుర్చీలు, టేబుల్స్, ఇతర ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైందని, జిల్లా మంత్రులు, కలెక్టర్ మానవతా దృక్పథంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్, నాయకులు ఎం ఎ.జబ్బార్, నాగులుమీరా, అంబటిపూడి సుధాకర్, సత్తార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ..

క్యాలెండర్లు ఆవిష్కరించిన మంత్రి తుమ్మల


కమ్మ మహాజన సంఘం క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

● ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మం సహకారనగర్: పలు సంస్థలు, సంఘాల ఆధ్వర్యాన రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఆవిష్కరించారు. కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన సంఘ క్యాలెండర్లను ఆ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎర్నేని రామారావు, గొడవర్తి నాగేశ్వరరావులతో కలిసి ఆవిష్కరించి సంఘ బాధ్యులు, సభ్యులకు అందజేశారు. అలాగే స్తంభాద్రి బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్లను బ్యాంక్ చైర్మన్ ఎర్నేని రామారావు, సీఈఓ సందీప్‌కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను అసోసియేషన్ బాధ్యులతో కలిసి ఆవిష్కరించారు. అదేవిధంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో టీఎస్‌ఎస్‌టీయూ 2025 క్యాలెండర్లను మంత్రి తుమ్మల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్డా వరప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి షేక్.కరామత్ అలీ, నాయకులు జమాల్, నరేందర్, వెంకటేశ్వరరావు, సైదా తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు


ఖమ్మంమయూరిసెంటర్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర వి.ప్రకాష్, ఆకుల రజిత్‌కుమార్ తదితరులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. రవన్న యువసేన సంఘం సభ్యుల ఆధ్వర్యాన నానబాల హరీష్, వెంపటి ఉపేందర్ తదితరులు ప్రచురించిన ఈ క్యాలెండర్లను హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో మంగళవారం అర్ధరాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీష్, ఉపేందర్, నరాల సాయికుమార్, బిందు సారథి, గోపీ, వినోద్, రాజేష్ తదితరులు ఎంపీకి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. ఈమేరకు ఎంపీ మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్లు ఆవిష్కరించిన మాజీ ఎంపీ


ఖమ్మంమయూరిసెంటర్: క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

నామ సేవా సమితి ఆధ్వర్యాన ముద్రించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నామ సేవా సమితి ఆధ్వర్యాన జరిగే సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నామ సేవా సమితి అధ్యక్షుడు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి, దేవభక్తుని నవీన్, మంకెన అజయ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు కృప ప్రార్థన మందిరంలో..


రఘునాథపాలెం: నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

● రఘునాథపాలెం: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని మంచుకొండ గ్రామం క్రీస్తు కృప ప్రార్థన మందిరం(చర్చి)లో బుధవారం మందిర వ్యవస్థాపకురాలు మంద నిరీక్షణ అమ్మ ఆధ్వర్యాన నిరుపేదలకు దుస్తులు, దుప్పట్లు, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. దీనిలో భాగంగా నూతన సంవత్సరం క్యాలెండర్లను మహాసేన పాస్టర్ల ఫెలోషిప్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మంద సంజీవరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఇరుకు సుశేషం, మంద పాల్, సుధాకర్, ప్రభాకర్, సిలుముల విజయ్‌కుమార్, యాతాకుల కోటేశ్వరరావు, మంద శేషయ్య, అన్న పోగు నరేష్, చంటి, నందు, అరవిందు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లు..


క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

● ఖమ్మం సహకారనగర్: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం రాత్రి సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.విజయ్, రాష్ట్ర కౌన్సిలర్లు కేవీ శ్యాంసుందర్, బి.ముత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, సంధ్యారాణి, జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.నాగిరెడ్డి, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్లు..


డైరీ, క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎంఈఓ వెంకట్, తదితరులు

● కామేపల్లి: కామేపల్లిలో పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్లను ఎంఈఓ వెంకట్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త సంవత్సరంలో ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి విద్యార్థులను అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కార్యదర్శి బాలాజీ, హరిప్రసాద్, మండలాధ్యక్షుడు పి.రాములు, ప్రధాన కార్యదర్శి వెంకన్న, గౌరవ అధ్యక్షుడు జైబా, మండల ఉపాధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు శశికళాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకన్న, సత్యనారాయణ, రామయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు మాలిక పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూఎఫ్ శుభాకాంక్షలు


డైరీ అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ నేతలు

● ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం డిపో ఆవరణలో డిపో మేనేజర్ పి.దినేష్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, అసిస్టెంట్ మేనేజర్ (మెయింటెనెన్స్) ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, డిపో క్లర్క్ శ్రీనివాసరావులకు రాష్ట్ర రీజియన్ డిపో కమిటీ(ఎస్‌డబ్ల్యూఎఫ్)ల నాయకులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర, కేంద్రం రూపొందించిన 2025 నూతన సంవత్సరం డైరీతో పాటు ప్యాకెట్ క్యాలెండర్లను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, రీజియన్ కమిటీ కార్యనిర్వాహ క అధ్యక్షుడు గుండు మాధవరావు, కార్యదర్శి పిట్టల సుధాకర్, డిపో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ల రోశయ్య, గ్యారేజ్ సెక్రటరీ ఎస్.వీరాచారి, నాయకులు గద్దం వెంకటయ్య, బుడిగం శ్రీను, వీ.రమేష్, ఆర్కే నాయుడు, మిర్యాల వెంకటేశ్వర్లు, దండా కృష్ణమూర్తి, రంగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోరేగావ్ 206వ విజయోత్సవం


అంబేడ్కర్ విగ్రహం వద్ద విజయోత్సవంలో పాల్గొన్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని జెడ్పీ సెంటర్‌లో గల అంబేడ్కర్ విగ్రహం ఎదుట భీమా కోరేగావ్ 206వ విజయోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట ప్రతీ ఏడాది జనవరి 1న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ.. మహార్ సైన్యం అంటే యుద్ధవీరులని, మాలలు అంటేనే ఏ బాధ్యతలో అయిన ప్రాణాలను లెక్కచేయకుండా చిత్తశుద్ధితో ఆత్మగౌరవంతో పనిచేస్తారని పేర్కొన్నారు. మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లు దాసరి శ్రీనివాస్, దామల్ల సత్యనారాయణ, పాలపాటి మిన్ను, కామా ప్రభాకర్, ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు, దామల్ల వెంకటేశ్వర్లు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్, తలారి రాధాకృష్ణ, కర్నే రాములు, గాదరి బాబు, కరాటే వేణు, ప్రముఖ గాయకుడు వెంకన్న, రమేష్, వెంకటేశ్వరావు, పాల్గొన్నారు.